హైదరాబాద్
7-8-2023
సంపుటి:08
సంచిక: 337
పేజీలు: 4
వెల: రూ.5/-
CEO & Editor : G. PRUDHVIRAJ
RNI NO: TELTEL/2016/73311
www.samasamajam.in
# సమ సమాజం
SAMA SAMAJAM TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Warangal, Medak, Karimnagar, Kammam, Vishakapatnam, Vijayawada, Ongole

## ఆర్టీసీ ఉద్యోగులు.. ఇక ప్రభుత్వోద్యోగులు

- ఆర్టీసీ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం.. ఆస్తులన్నీ కార్పొరేషన్‌కే
- ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే ఆర్టీసీ ఉద్యోగులకు పీఆర్సీ: పువ్వాడ
- అంతకు ముందు 10 సిఫార్సులతో ఆర్టీసీ బిల్లుకు గవర్నర్ ఆమోదం
- కారుణ్య నియామకాలకు అవకాశమివ్వాలి: గవర్నర్ తమిళిసై

హైదరాబాద్, ఆర్టీసీ ఉద్యోగులు ఇక ప్రభుత్వోద్యోగులే..! క్యాబినెట్ ఈ మేరకు చేసిన ప్రతిపాదనలకు ఆరు రోజులకు మోక్షం కలిగింది. అసలు అసెంబ్లీలో బిల్లును ప్రవేశపెడతారా? అనే అనుమానానికి ఆదివారం తెరదించుతూ గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్ ఈ బిల్లును ఆమోదించడంతో.. అసెంబ్లీలో ప్రవేశపెట్టడం, ఏకగ్రీవంగా ఆమోదం పొందడం చకచకా జరిగిపోయాయి. ఇక గవర్నర్ గెజిట్‌ను విడుదల చేయడం

2లో

## ప్రజా యుద్ధ నౌక గుమ్మడి విఠల్ రావు అలియాస్ గద్దర్ ఇక లేరు

రెండు రోజుల క్రితం అపోలో ఆసుపత్రి లో గుండెకు శస్త్ర తదనంతరం నేడు కన్ను మూసిన ప్రజా గాయకుడు గద్దర్ గద్దర్ విప్లవ పార్టీ కార్యకర్త, రచయిత, గాయకుడు దళిత రచయిత గద్దర్ గా అందరికీ సుపరిచితమైన గుమ్మడి విఠల్ రావు ప్రముఖ విప్లవ కవి. ఈయనకు గద్దర్ అను పేరును స్వాతంత్ర్యం రాకముందు బ్రిటిష్ రాజ్యాన్ని వ్యతిరేకించిన "గదర్ పార్టీ" కు గుర్తుగా తీసుకోవడం జరిగింది.



# ఢిల్లీ బిల్లుపై అమీతుమీ

- ఢిల్లీ బిల్లుపై అమీతుమీ
- ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఎన్డీయే, ఇండియా..
- నేడు రాజ్యసభలో చర్చ
- తప్పకుండా రావాలంటూ సభ్యులకు 'త్రీ లైన్ విప్' జారీ
- చక్రాల కుర్చీల్లో రానున్న మన్మోహన్, శిబు సొరేన్
- సర్కారుకు వైసీపీ, బీజేడీ మద్దతు
- తెలుగుదేశం మద్దతూ అటేనా?

న్యూఢిల్లీ, దేశ రాజధానిలో పరిపాలన సర్వీసులను నియంత్రించే అధికారాన్ని తన వద్దే పెట్టుకుంటూ కేంద్రం రూపొందించిన బిల్లు పార్టీలకు ప్రతిష్ఠాకరంగా మారింది. జాతీయ రాజధాని ఢిల్లీ ప్రాంత ప్రభుత్వ (సవరణ) బిల్లుపేరుతో రూపొందించిన దీన్ని సోమవారం రాజ్యసభ లో చర్చకు రానుంది. దీనిపై మోదీ ప్రభుత్వాని కీ, ప్రతిపక్షాల ఇండియా కూటమి కీ మధ్య హోరాహోరీ పోరు జరిగే సూచనలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో సభకు తప్పకుండా హాజరు కావాలని రెండు కూటముల్లోని పార్టీలు తమ సభ్యులకు 'త్రీలైన్ విప్'ను జారీ చేశాయి. ఎట్టి పరిస్థితుల్లో ఉన్నా సభకు తప్పకుండా హాజరయి, పార్టీ నిర్ణయం మేరకు ఓటు వేయాలని సూచిస్తూ త్రీలైన్ విప్ జారీ చేస్తుంటారు. కాంగ్రెస్ సభ్యులకు ఆ పార్టీ చీఫ్ విప్ జైరాం రమేష్ ) త్రీలైన్ విప్‌ను జారీ చేశారు. అయితే సునాయాసంగా 128-130 ఓట్లు సంపాదించి బిల్లును ఆమోదింపచేసేందుకు ప్రభుత్వం వ్యూహరచన చేసినట్లు తెలిసింది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాజ్యసభలో ఈ బిల్లును మధ్యాహ్నం ప్రవేశపెట్టనున్నారని, సాయంత్రానికి ఓటింగ్ జరుగుతుందని అధికార వర్గాలు తెలిపాయి. ఈ బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేసేందుకు అస్వస్థతతో ఉన్న 90 ఏళ్ల మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్( , 79 ఏళ్ల జార?ండ్ ముక్తిమోర్చా నాయకుడు శిబు సోరెన్ వీల్ చైర్‌లలో రానున్నారు. ఆసుపత్రిలో ఉన్న జేడీ(యూ)నేత వశిష్ట నారాయణ్ సింగ్

మిగతా 2లో

## నమ్మించి.. నట్టేట్లో తోసేసి..

- మహిళను, ఇద్దరు పిల్లలను గోదావరిలోకి తోసేసిన దుర్మార్గుడు
- తల్లి, ఏడాది చిన్నారి గల్లంతు
- బ్రిడ్జి కేబుల్ పైపు మీద వేలాడుతున్న బాలికను కాపాడిన పోలీసులు
- నిందితుడి కోసం గాలింపు
- రావులపాలెం వద్ద ఘటన

## రాజకీయ రౌడీలకు వడ్డీతో చెల్లిస్తా!

### మరో ఆరు నెలల్లో జగన్ ఇంటికే!

- 3 గుండ్లకమ్మ గేట్లు పెట్టలేనివాడు..
- 3 రాజధానులు నిర్మిస్తాడా?
- ఆంబోతు మంత్రి ఇవన్నీ వదిలేసి
- 'బ్రో' సినిమాపై నోరుపారేసుకుంటాడు
- అవినీతి, అరాచకం తప్ప అభివృద్ధే లేదు
- చివరకు సీఎంవోలో ఫ్యూన్లు కూడా
- దొంగ సంతకాలు చేస్తున్నారు
- పేర్ల మార్పుపై ఉన్న శ్రద్ధ ప్రాజెక్టులపై ఏదీ?



2లో

## మణిపూర్‌లో 15 ఇళ్లకు నిప్పు

### ఒకరిపై కాల్పులు.. సర్కార్‌కు 'కేపీఏ' మద్దతు ఉపసంహరణ

ఇంపాల్, ఆగస్టు 6: మణిపూర్‌లోని ఇంపాల్ పశ్చిమ జిల్లాలో మళ్లీ హింస చెలరేగింది. అల్లరి మూక 15 ఇళ్లకు నిప్పు పెట్టినట్లు అధికారులు ఆదివారం చెప్పారు. లాంగోల్ గేమ్స్ గ్రామంలో శనివారం సాయంత్రం

# పొద్దు వాలిపోయింది

## ప్రజాగాయకుడు గద్దర్ కన్నుమూత

- ఛాతీనొప్పితో ఇటీవల ఆస్పత్రికి!
- అనారోగ్య సమస్యలతో తుదిశ్వాస
- కేటీఆర్, పవన్, ప్రముఖుల నివాళి
- భౌతికకాయం ఎల్బీ స్టేడియానికి
- నేటి మధ్యాహ్నం వరకు అక్కడే
- అనంతరం అల్వాల్‌లోని ఇంటికి
- మహాబోధి స్కూల్లో అంత్యక్రియలు
- అధికారిక లాంఛనాలతో నిర్వహణ
- గద్దర్ మృతికి అసెంబ్లీ సంతాపం

### వాగ్గేయకారుడా.. కన్నీటి వందనం

గోసి గొంగడి పాట కాలి గజ్జెల మోత చేత ఎర్రజెండా పిక్కటిల్లే రేల గొంతుక.. గద్దర్ వసంతకాల మేఘ గర్జన కదనుతొక్కే ప్రజావాహిక జన కేతన.. నవ చేతన.. గద్దర్ పల్లవొక తూటా చరణమొక ఫిరంగి వేదిక పై వాగ్గేయకారుడు పెత్తందార్ల వెన్నులో చలి.. గద్దర్ తెలంగాణ సింగడి దండకారణ్య పచ్చనాకు బొగ్గుబావి దీపం రైతుకూలీ కొడవలి.. గద్దర్ పొడుస్తున్న పొద్దుమీద నడుస్తున్న కాలం శ్రమజీవి పాదంపై చెరగని పుట్టుమచ్చ అతడు చరిత్ర.. జనగళ యుద్ధనౌక.. గద్దర్ ఈ నేల మళ్లీ కనలేని పాట గద్దర్. మన పాల్ రాబ్సన్. మన విక్టర్ జారా. మన బాబ్ మార్లీ. ఒకే ఒక్కడు గద్దర్. నోరులేని పేదలకు గొంతునిచ్చినవాడా మహా కవీ... అమర గాయకుడా.. నీకు వీడ్కోలు... రేల పూల మాల.

హైదరాబాద్: తన పాటలతో ప్రజా బాహుళ్యాన్ని ఉర్రూతలూగించిన ప్రజా గాయకుడు గుమ్మడి విఠల్ అలియాస్ గద్దర్ ఇక లేరు. కొన్నాళ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన.. గత నెల 20న గుండె పోటుతో అమీర్‌పేటలోని అపోలో స్పెక్ట్రా ఆస్పత్రిలో చేరారు. గుండె రక్తనాళాలు మూసుకుపోయినట్టు నిర్ధారించిన వైద్యులు ఈ నెల 3న శస్త్రచికిత్స చేసి సరిచేశారు. కానీ ముందు నుంచే మూత్ర పిండాలు, ఊపిరితిత్తుల సమస్యలతో బాధపడుతున్న నేపథ్యంలో ఆయన ఆరోగ్య పరిస్థితి క్షీణించింది. 'ఆదివారం ఉదయం అకస్మాత్తుగా రక్తపోటు పెరిగింది. షుగర్ లెవల్స్ పడిపోయాయి. మధ్యాహ్నానికల్లా శరీరంలోని పలు అవయవాలు పనిచేయడం ఆగిపోయాయి. ఆయనను కాపాడేందుకు ప్రయత్నించినా.. ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు తుదిశ్వాస విడిచారు.."అని ఆస్పత్రి అధికారులు హెల్త్ బులెటెన్‌లో వెల్లడించారు. అభిమానుల కోసం ఎల్‌బీ స్టేడియానికి.. గద్దర్ భౌతిక కాయాన్ని అభిమానుల సందర్శనార్థం సాయంత్రం 5 గంటల సమయంలో ఎల్‌బీ స్టేడియానికి తరలించారు. పెద్ద సంఖ్యలో నేతలు,ప్రజా సంఘాల నాయకులు, అభిమానులు









## ప్రజాగాయకుడు “గద్దర్” కన్నుమూత

హైదరాబాద్: ప్రముఖ విప్లవ కవి, ప్రజాగాయకుడు” గద్దర్” కన్నుమూశారు. గత కొద్దికాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన అపోలో హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ ఆదివారం తుదిశ్వాసం విడిచారు. ఈ విషయాన్ని గద్దర్ కుమారుడు సూర్యం అధికారికంగా వెల్లడించారు. రెండు రోజులక్రితమే ఆపరేషన్ సక్సెస్ అయ్యిందని వైద్యులు ప్రకటించారు. అంతలోనే ఈ విషాదవార్త వినాల్సి వచ్చింది. కాగా గద్దర్ అసలు పేరు విఠల్ రావు. అందరికీ గద్దర్‌గా సుపరిచితులైన ఆయన అసలు పేరు గుమ్మడి విఠల్ రావు. మెదక్ జిల్లాలోని తూప్రాన్ గ్రామంలో గద్దర్ దళిత కుటుంబంలో ఆయన జన్మించారు. తల్లి పేరు లచ్చుమ్మ, తండ్రిపేరు శేషయ్య. నిజామాబాదు జిల్లా మహబూబ్‌నగర్, హైదరాబాద్‌లో విద్యభ్యాసం పూర్తి చేశారు. 1969 తెలంగాణ ఉద్యమంలో గద్దర్ చురుగ్గా పాల్గొన్నారు. ఉద్యమ సమయంలో ఊరురా తిరిగి ప్రచారం చేశారు. ఇందుకోసం ఆయన బుర్రకథను ఎంచుకున్నారు. ఆయన ప్రదర్శనను చూసిన సినిమా దర్శకులు బి.నరసింగరావు భగత్ సింగ్ జయంతి రోజున ఒక ప్రదర్శనకు అవకాశమిచ్చారు. ఆ తర్వాత ప్రతి ఆదివారం ఆయన తన ప్రదర్శనలు ఇచ్చేవారు. 1971లో బి.నరసింగరావు ప్రోత్సాహంతో మొదటి పాట “ఆపర రిక్షా” పాట రాశారు. ఆయన మొదటి ఆల్బం పేరు గద్దర్. ఇదే ఆయన పేరుగా స్థిరపడింది.

## నమ్మించి.. నట్టేట్లో తోసేసి..

రావులపాలెం/తాడేపల్లి రూరల్: ఓ బిడ్డతో కలిసి ఉంటున్న మహిళను ప్రేమ పేరుతో నమ్మించాడు.. మూడేళ్ల పాటు సహజీవనం చేశాడు. ఓ చిన్నారికి జన్మనిచ్చాడు. అనంతరం వారిని ఎలాగైనా వదిలించుకోవాలనుకున్నాడు. మాయమాటలు చెప్పి తల్లీబిడ్డలను గోదావరి బ్రిడ్జి పైకి తీసుకువచ్చి.. నిర్దాక్షిణ్యంగా నదిలోకి తోసేశాడు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం వద్ద జరిగిన ఈ ఘటనలో తల్లి, ఏడాది చిన్నారి గల్లంతవ్వగా.. 13 ఏళ్ల బాలికను పోలీసులు రక్షించారు. వివరాలు.. భర్తతో విభేదాల వల్ల పుప్పాల సుహాసిని(36) కృష్ణా జిల్లా గుడివాడ నుంచి గుంటూరు జిల్లా తాడేపల్లికి వచ్చి ఓ హోటల్‌లో పనిచేస్తూ కుమార్తె లక్ష్మీ సాయి కీర్తనతో కలిసి జీవిస్తోంది.

ప్రకాశం జిల్లా దర్శికి చెందిన ఉలవ సురేశ్ కూడా తాడేపల్లిలోని ఓ హోటల్‌లో పనిచేస్తున్నాడు. సురేశ్‌కు అప్పటికే వివాహమైంది. అయినా సుహాసినిని ప్రేమిస్తున్నానంటూ నమ్మించాడు. ఎన్టీఆర్ కరకట్ట మీద ఉన్న ఓ ఇంట్లో మూడేళ్లుగా కలిసి జీవిస్తున్నారు. జెర్సీ(ఏడాది పాప) జన్మించిన తర్వాత గొడవలు మొదలై ఇద్దరూ విడిపోయారు. సుహాసిని తన ఇద్దరు బిడ్డలతో కలిసి క్రిస్టియన్‌పేటలో ఉంటోంది. సురేశ్ తరుచూ వచ్చి సుహాసినితో గొడవ పడేవాడు. దీంతో సుహాసిని తన పెద్ద కుమార్తె కీర్తనకు ఫోన్ ఇచ్చి.. ఇంటికి ఎవరైనా వచ్చి బెదిరిస్తే 100కు ఫోన్ చేయాలని ధైర్యం చెప్పి పనికి వెళ్లేది. ఈ నేపథ్యంలో సురేశ్ దుస్తులు కొందామని నమ్మించి సుహాసిని, లక్ష్మీకీర్తన, జెర్సీలను శనివారం రాత్రి కారులో రాజమహేంద్రవరం తీసుకువచ్చాడు. అక్కడి నుంచి రావులపాలెం తెచ్చాడు. ఆదివారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో గౌతమీ గోదావరి పాత బ్రిడ్జి పైకి కారును తీసుకువచ్చి ఆపాడు. ఆ తర్వాత కొంతసేపటికి సెల్ఫీ తీసుకుందామంటూ సుహాసినిని బ్రిడ్జి గోడపై కూర్చోమని చెప్పి.. సుహాసినితో పాటు జెర్సీని గోదావరిలోకి తోసేశాడు. అనంతరం కారులో కూర్చుని ఫోన్‌లో పాటలు వింటున్న కీర్తనను కూడా బయటకు తెచ్చి గోదావరిలోకి తోసేశాడు. ఆ తర్వాత సురేశ్ కారులో పరారయ్యాడు.

## ప్రజా యుద్ధ నౌక గుమ్మడి విఠల్ రావు అలియాస్ గద్దర్ ఇక లేరు

**వ్యక్తిగత వివరాలు జననం-1949**

**తూఫ్రాన్, మెదక్, తెలంగాణ రాజకీయ పార్టీ**

**తెలంగాణ ప్రజా ఫ్రంట్ నివాసం హైదరాబాదు**

**జీవిత విశేషాలు**

గద్దర్ మెదక్ జిల్లా లోని తూప్రాన్ గ్రామంలో లచ్చుమ్మ, శేషయ్యలకు 1949లో దళిత కుటుంబంలో జన్మించాడు. విద్యాభ్యాసం నిజామాబాదు జిల్లా మహబూబ్ నగర్ లో, ఇంజనీరింగ్ విద్య హైదరాబాద్ లో జరిగింది. 1969 తెలంగాణ ఉద్యమంలో గద్దర్ చురుగ్గా పాల్గొన్నారు. భావ వ్యాప్తికోసం ఆయన ఊరురా తిరిగి ప్రచారం చేసారు. దీనికొరకు ఆయన బుర్రకథను ఎంచుకున్నారు. ఆయన ప్రదర్శనను చూసిన సినిమా దర్శకులు బి.నరసింగరావు భగత్ సింగ్ జయంతి రోజున ఒక ప్రదర్శనను ఏర్పాటు చేసారు. ఆతర్వాత ప్రతి ఆదివారం ఆయన తన ప్రదర్శనలు ఇచ్చే వారు. 1971 లో బి.నరసింగరావు ప్రోత్సాహంతో మొదటి పాట “ఆపర రిక్షా” రాశాడు. ఆయన మొదటి ఆల్బం పేరు గద్దర్. ఇదే ఆయన పేరుగా స్థిరపడింది. కుటుంబ నియంత్రణ, పారిశుధ్యం వంటి అనేక సామాజిక విషయాల గురించి ఆయన బుర్రకతలను తయారు చేసుకొని ప్రదర్శించి ప్రజలకు అవగాహన కల్పించేవారు. ఆ తర్వాత ఆయన అనేక పాటలు రాసారు. 1972 లో జన నాట్య మండలి ఏర్పడింది. ఇది పల్లెల్లో జరుగుతున్న అకృత్యాలను ఎదురించెందుకు. దళితులను మేల్కొల్పెందుకు వారిని చైతన్య పరిచేందుకు ఏర్పడింది. అయితే 1975లో గద్దర్ బ్యాంకు రిక్రూట్ మెంట్ ఎక్షమ్ రాసారు. అయన కెనర బ్యాంకులో క్లార్క్ గా చేరారు, తర్వాత వివాహం చేసుకున్నారు, భార్య పేరు విమల, ఆయనకు ముగ్గురు పిల్లలు, సూర్యుడు, చంద్రుడు ( 2003 లో అనారోగ్యంతో మరణించారు), వెన్నెల. మాభూమి సినిమాలో సాయుధ పోరాట యోధుడు యాదగిరి పాత్రలో నటించి యాదగిరి పాడిన బండెనక బండి కట్టి అనే పాటను ఆయనే పాడి, ఆడారు. 1984 లో ఆయన ఉద్యోగానికి రాజీనామా చేసాడు. 1985 లో కారంచేడులో దళితుల హత్యలకు వ్యతిరేకంగా పోరాడాడు. జన నాట్య మండలిలో చేరాడు. ఒగ్గు కథ, బుర్ర కథ, ఎల్లమ్మ కథ ల ద్వారా గ్రామీణ ప్రజల్లోకి వెళ్ళాడు. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒడిషా, బీహార్ రాష్ట్రాల్లో కూడా ప్రదర్శనలు ఇచ్చాడు. కింద గోచి ధోతి, పైన గొంగళి ధరించేవాడు. ఆయన పాడే పాటలకు ప్రజల్లో చైతన్యం కలిగిస్తుంటాయి. దళిత పేదలు అనుభవిస్తున్న కష్ట, నష్టాలను ఆయన, ఆయన బృందం కళ్ళకు కట్టినట్టుగా పాటలు, నాటకాల రూపంలో తెలియ జెప్పేవారు. ఆయన పాటలు వందలు, వేలు కాసెట్ లు గా, సి డిలుగా రికార్డ్ అయ్యి అత్యదికంగా అమ్ముడుపోయాయి. మర్రి చెన్నారెడ్డి రెండవసారి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో నక్సలైట్స్ పై ఆయన ఉదారంగా వ్యవహరించారు, వారిపై నిషేధం ఎత్తి వేయబడింది. 1990 ఫిబ్రవరి 18 న జన నాట్య మండలి ఆధ్వర్యంలో గద్దర్ హైదరాబాద్ లోని నిజాం కాలేజీ గ్రౌండ్స్ లో నిర్వహించిన భారి భహిరంగ సభకు 2 లక్షల మంది ప్రజలు హాజరయ్యారు. 1997 ఏప్రిల్ 6 న ఆయన పై పోలీసులు విరుచుకు పడ్డారు. ఆయన శరీరంలోకి అనేక బుల్లెట్లు గుచ్చుకున్నాయి. అన్ని బుల్లెట్ లను తొలగించారు కాని ఒక్క బుల్లెట్ ను మాత్రం డాక్టర్ లు తొలగించలేదు. అది తొలగిస్తే ఆయన ప్రాణాలకే ప్రమాదమని వదిలేశారు. ఆయన ఒంట్లో ఇప్పటికి బుల్లెట్ ఉంది. ఆ తర్వాత నక్సలైట్ పార్టీలో ఉంటూ విప్లవ సాహిత్యాన్ని ప్రజల ముందు ఉంచారు, విప్లవ రచయితల సంఘం ద్వార ప్రజలను చైతన్య పరుస్తున్నారు.

# పొద్దు వాలిపోయింది

(మొదటి పేజీ తరువాయి)

అక్కడికి చేరుకుని నివాళులు అర్పించారు. మంత్రి కేటీఆర్, పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, మధుయాష్కీ, ఎమ్మెల్యే సీతక్క, జనసేన అధినేత పవన్‌కల్యాణ్, ప్రజా గాయకురాలు విమలక్క తదితరులు నివాళి అర్పించి గద్దర్ సతీమణిని ఓదార్చారు. జోహార్ గద్దర్, అమర్ రహే గద్దరన్న అంటూ అభిమానులు చేసిన నినాదాలతో ఎల్‌బీస్టేడియం హోరెత్తింది.

**నేడు ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు**

గద్దర్ భౌతికకాయానికి పూర్తి ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించాలని సీఎం కేసీఆర్ ఆదేశించారు. ఈ మేరకు గద్దర్ స్థాపించిన మహాబోధి విద్యాలయంలో సోమవారం సాయంత్రం ప్రభుత్వ అధికార లాంఛనాలతో అంత్యక్రియలు జరగనున్నాయి. తొలుత సోమవారం ఉదయం గద్దర్ భౌతికదేహాన్ని అసెంబ్లీ ఎదురుగా ఉన్న గన్ పార్కు వద్ద కొద్దిసేపు ఉంచి నివాళులు అర్పించనున్నారు. తర్వాత నెక్లెస్‌రోడ్డులోని అంబేద్కర్ విగ్రహం వద్దకు, తర్వాత మధ్యాహ్నం 12 గంటలకు అల్వాల్ వెంకటాపూర్ భూదేవీనగర్‌లోని ఆయన స్వగహానికి తరలించనున్నారు. అక్కడ స్థానికుల సందర్శనార్థం కాసేపు ఉంచి.. మహాబోధి విద్యాలయంలో అంత్యక్రియలు నిర్వహించనున్నారు.



ఉమ్మడి మెదక్ జిల్లా తూప్రాన్‌కు చెందిన లక్ష్మమ్మ, శేషయ్య దళిత దంపతులకు 1949లో గద్దర్ జన్మించారు. అసలు పేరు గుమ్మడి విఠల్‌రావు. సొంత ఊరిలోనే ఏడోతరగతి వరకు చదివిన ఆయన.. తర్వాత నిజామాబాద్ జిల్లా బోధన్‌లో, వరంగల్‌లో పైచదువులు కొనసాగగా.. ఉస్మానియా యూనివర్సిటీలో ఇంజనీరింగ్ చదివారు. గ్రామంలో ఉన్నప్పుడే ఒగ్గుకథ, బుర్ర కథ, ఎల్లమ్మ కథలు, భాగవత రూపంలో రైతులు, కార్మిక లోకాన్ని చైతన్య పరిచారు. 1969 తెలంగాణ ఉద్యమంలో గద్దర్ చురుగ్గా పాల్గొన్నారు. ఊరూరా తిరిగి బుర్రకథల ద్వారా ప్రజల్లో చైతన్యం కల్పించారు. ఆయన ప్రదర్శనను చూసిన సినిమా దర్శకుడు బి.నర్సింగరావు భగత్‌సింగ్ జయంతి రోజున గద్దర్‌తో ఒక ప్రదర్శనను ఏర్పాటు చేశారు. తర్వాత ప్రతి ఆదివారం గద్దర్ తన ప్రదర్శనలు ఇచ్చేవారు. 1971లో నర్సింగరావు ప్రోత్సాహంతో గద్దర్ తన మొదటి పాట 'ఆపరా రిక్షా'రాశాడు. సిక్కు కూలీలు, పనివాళ్లు పెట్టుకున్న పార్టీ పేరు గదర్.. గదర్ అంటే విప్లవం అని అర్థం. దీని నుంచి స్ఫూర్తి పొంది ఆయన రాసిన పాటల మొదటి ఆల్బంకు గదర్ అని పెట్టారు. ఇది ప్రజల్లోకి వెళ్లి ఆయన గద్దర్‌గా నిలిచిపోయారు. 1975లో కెనరా బ్యాంకులో క్లర్క్‌గా పనిచేస్తున్న సమయంలోనే ఆయన నక్సల్ మార్గం పట్టారు. 1982లో తన ఉద్యోగానికి రాజీనామా చేసి.. ఉద్యమ బాట పట్టారు. 1985లో కారంచేడులో దళితుల హత్యలకు వ్యతిరేకంగా పోరాడారు. జన నాట్య మండలిలో చేరారు. ఒగ్గు కథలు, బుర్ర కథల ద్వారా గ్రామీణ ప్రజల్లోకి వెళ్లారు. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒడిశా, బీహార్ రాష్ట్రాల్లోనూ ప్రదర్శనలు ఇచ్చారు. ప్రజా సమస్యలపై పాటల రూపంలో కోట్ల మంది హృదయాల్లో చెరగని ముద్ర వేశారు. గద్దర్ పాటకు ఎంత ప్రాచుర్యం ఉందో, ఆయన ఆహార్యానికీ అంతే ప్రాముఖ్యత ఉంది. ఒంటిపై చొక్కా లేకుండా గొంగళి కప్పుకుని, ఎర్ర జెండా చుట్టిన కర్రతో, కాళ్లకు గజ్జెలు కట్టి గద్దర్ స్టేజీపై ఆడి, పాడుతుంటే లక్షలాది మంది కళ్లు, చెవులు అప్పగించేసేవారు.

## మణిపూర్‌లో 15 ఇళ్లకు నిప్పు

ఈ ఘటన జరిగింది. భద్రతా సిబ్బంది పలు రౌండ్ల టియర్‌గాస్ షెల్స్ పేల్చి వారిని చెదరగొట్టారు. ఇదే సమయంలో 45 ఏళ్ల ఓ వ్యక్తిపై కాల్పులు జరిగాయి. అతడిని ఆసుపత్రికి తరలించా రు. ఇంఫాల్ ఈస్ట్ జిల్లా చెకాన్ ఏరియాలోనూ శనివారం హింస చోటుచేసుకుంది. ఒక పెద్దవాణిజ్య భవనాన్ని తగులబెట్టారు. మూడు ఇళ్లకు నిప్పుపెట్టారు. కాంగ్‌పోక్పి జిల్లాలో శనివారం సాయంత్రం భద్రతాదళాలకు మిలిటెంట్లకు మధ్య కాల్పులు జరిగాయి. మరోవైపు మే 4న ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించిన ఘటనకు సంబంధించి పోలీసస్టేషన్ ఇన్‌ఛార్జ్ సహా ఐదుగురు పోలీసులను సస్పెండ్ చేసినట్లు అధికారులు వెల్లడించారు. కాగా, మణిపూర్‌లో ఎన్డీయే మిత్రపక్షం కుకి పీపుల్స్ అలయన్స్(కేపీఏ) ఎన్. బీరేన్ సింగ్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వానికి ఆదివారం మద్దతు ఉపసంహరించింది.

# రాజకీయ రౌడీలకు వడ్డీతో చెల్లిస్తా!

ఒంగోలు, నెల్లూరు /అద్దంకి, ఆగస్టు 6: సీఎం జగన్‌కు ఎక్స్‌పైరీ డేట్ దగ్గరపడిందని టీడీపీ అధినేత చంద్రబాబు అన్నారు. మరో ఆరు నెలల్లో ఇంటికి పోతాడని.. అంతటితో ఈ రాష్ట్రానికి పట్టిన శని వదులుతుందని చెప్పారు. రౌడీ రాజకీయాలు చేసే వారికి వడ్డీతో చెల్లిస్తామని హెచ్చరించారు. ఇప్పటి వరకు తన మంచినే చూశారని, ఇక రాజకీయ దుర్మార్గులపై అణచివేతను చూపిస్తానని స్పష్టం చేశారు. ‘సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధభేరి’లో భాగంగా ఆయన ఆదివారం ఉదయం నెల్లూరులో ప్రాజెక్టులపై చర్చావేదిక నిర్వహించారు. తర్వాత ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని మద్దిపాడు మండలం మల్లవరం వద్ద ఉన్న గుండ్లకమ్మ ప్రాజెక్టును సందర్శించారు. ముందుగా రైతులు, నిర్వాసితులు, మీడియాతో ముఖాముఖి నిర్వహించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అనంతరం ప్రాజెక్టు స్పిల్‌వేపై జిల్లా నేతలతో కలిసి నడుస్తూ దెబ్బతిన్న గేట్లను పరిశీలించారు. ఏడాది క్రితం నదిలోకి కొట్టుకుపోయి నేటికీ దిగువ ప్రాంతంలో పడి ఉన్న మూడో గేటు వద్ద సెల్ఫీ తీసి చాలెంజ్ విసిరారు. అనంతరం ప్రాజెక్టు వద్దకు వేల సంఖ్యలో తరలివచ్చిన రైతులు, ఇతర ప్రజలనుద్దేశించి చంద్రబాబు ప్రసంగించారు. ఒక అసమర్థుడి చేతికి అధికారం ఇచ్చినందుకు రాష్ట్రం సర్వనాశనమైందని వాపోయారు. ‘నేను జనంలో తిరిగితే వారిలో చైతన్యం వస్తోందని మొన్నటిదాకా అడుగడుగునా అడ్డుకోవాలని చూశారు. ఇప్పుడు జనమే తిరగబడే పరిస్థితి వచ్చింది’ అని వ్యాఖ్యానించారు. అవినీతి, అరాచకం తప్ప అభివృద్ధి అన్నదే లేదని, చివరకు ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంవో)లో ఫ్యాన్లు సైతం దొంగ సంతకాలు చేసి దోపిడీ చేసే పరిస్థితి వచ్చిందన్నారు. దెబ్బతిన్న గుండ్లకమ్మ ప్రాజెక్టు మూడు గేట్లకు కోటి రూపాయలు వెచ్చించి ఏడాదిగా కొత్తవి పెట్టలేని ఈ ముఖ్యమంత్రి మూడు రాజధానులు కడతాడా అని ఎద్దేవా చేశారు. తన రాజకీయ జీవితంలో ఇంత చెత్త వ్యక్తిని చూడలేదన్నారు. గుండ్లకమ్మ దుస్థితి చూశాక సిగ్గుంటే ఏ ఒక్కరూ ఆయనకు ఓటేయరని చెప్పారు. ప్రాజెక్టు గేట్లు దెబ్బతిన్నప్పుడు నెలలోగా పెడతామని చెప్పిన ఆంబోతు మంత్రి రాంబాబు.. ఏడాదైనా పెట్టలేకపోయాడని, వీటిని గాలికొదిలేసి ‘బ్రో’ సినిమా గురించి నోరేసుకుని మాట్లాడుతున్నాడని దుయ్యబట్టారు. ఇంకా ఏమన్నారంటే..

**క్లెమోర్‌మైన్స్‌కే భయపడలే**

రాజకీయాల్లో నేను చేపట్టని పదవులు లేవు. ఇప్పుడు జనం వద్దకు వస్తున్నది నా కోసం కాదు. రాష్ట్రం కోసం, ప్రజల భవిష్యత్ కోసం. రౌడీ రాజకీయాలు చేసి నన్ను అడ్డుకోవాలనుకుంటున్నారు. క్లెమోర్ మైన్స్‌కే భయపడని నేను ఇలాంటి వాళ్ల బెదిరింపులకు భయపడతానా? వలంటీర్లపైన, పోలీసులపైన నాకు కోపం లేదు. అయితే వారు వచ్చి డిజిటల్ వేలిముద్రలు తీసుకుంటున్నారు. అలా ఇస్తే మీ ఆస్తులను కూడా ఈ సైకో కాజేస్తాడు. గుండ్లకమ్మ దగ్గరకు వస్తే ఇక్కడి పోలీసులు తమ డ్యూటీ చేస్తూ సహకరించారు. అలాంటి వారి పట్ల మేం కూడా గౌరవంగా ఉంటాం. కానీ పుంగనూరు వద్ద పోలీసులు వ్యవహరించిన తీరేంటి? రాష్ట్రంలో గోదావరి, కృష్ణా, పెన్నా నదుల అనుసంధానంతో మరో ఐదు ప్రధాన నదులతోపాటు 69 చిన్న నదులను అనుసంధానం చేసి ప్రతి ఎకరాకు సాగునీరివ్వడమే టీడీపీ ఆశయం. ఇందుకోసం ప్రత్యేకంగా ఒక విజన్ డాక్యుమెంట్‌తో ముందుకెళ్తాం. టీడీపీ హయాంలో ముందుచూపుతో గోదావరి జలాలను పట్టిసీమ ద్వారా ప్రకాశం బ్యారేజీకి పంపడంతో కృష్ణా డెల్టాకు నీటి సమస్య తీరింది. ఇప్పుడు జగన్ అనాలోచిత చర్యలతో సమస్యలు ఏర్పడ్డాయి. కొరిశపాడు ఎత్తిపోతల పథకానికి జగన్ సొంత బంధువు (వైవీ సుబ్బారెడ్డి తండ్రి యర్రం చిన్నపోలిరెడ్డి) పేరు పెట్టుకోవడంలో ఉన్న శ్రద్ధ.. ప్రాజెక్టుల పూర్తిలో లేదు. టీడీపీ వచ్చాక దీని పేరు మార్చి త్వరితగతిన పూర్తి చేస్తాం.

## ఢిల్లీ బిల్లుపై అమీతుమీ

(మొదటి పేజీ తరువాయి)

అంబులెన్స్‌లో చేరుకోనున్నారు. ఎన్డీఏకు రాజ్యసభలో 111 మంది సభ్యులు ఉండ గా, ఇండియా కూటమికి 98 మంది ఉన్నారు. పైగా బీజేడీ, వైసీపీకి చెందిన 18 మంది సభ్యులతో పాటు మరో నలుగురైదుగురు తమకు మద్దతిస్తారని బీజేపీ విశ్వాసంతో ఉంది. ఇండియా కూటమిలోని 98 మందికి బీఆర్‌ఎసకు చెందిన ఏడుగురు సభ్యులు తోడయినా మొ్త్తం ప్రతిపక్ష సభ్యుల సంఖ్య 105 కంటే మించకపోవచ్చునని తెలుస్తోంది. రాజ్యసభ సంఖ్యాబలం 245 కాగా ఏడు సీట్లు ఖాళీగా ఉండడంతో ప్రస్తుతం 238 మంది సభ్యులే ఉన్నారు. వీరిలో 120 మంది సభ్యుల మద్దతు లభిస్తే ఢిల్లీ బిల్లు నెగ్గుతుంది. ఎన్డీఏకు అవసరమైన దానికంటే 10, 12 మంది సభ్యుల మద్దతు ఎక్కువగా ఉందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. బీజేపీ తరుపున ఎంపీలను సమీకరించే బాధ్యతను సీనియర్ నేత సీఎం రమేశ్‌కు అప్పజెప్పినట్లు సమాచారం.

ఇండియా కూటమికి చెందిన పార్టీల సభాపక్ష నేతలు సోమవారం ఉదయం 11గంటలకు సమావేశమై బిల్లుపై వ్యూహరచన చేయనున్నారు.

## ఆర్టీసీ ఉద్యోగులు.. ఇక ప్రభుత్వోద్యోగులు

అనే లాంఛనం ఒక్కటే మిగిలి ఉంది.

**బిల్లుపై తీవ్ర ఉత్కంఠ**

ముందు నుంచి ఈ బిల్లు విషయంలో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. గత నెల 31న రాష్ట్ర మంత్రివర్గం ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వోద్యోగులుగా గుర్తించే ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. ప్రభుత్వం ఇందుకు సంబంధంచిన ముసాయిదా బిల్లును ఈ నెల 2న రాజ్‌భవన్‌కు పంపినప్పుడు.. గవర్నర్ తమిళిసై పుదుచ్చేరిలో ఉన్నారు. గవర్నర్ బిల్లును ఆమెదించే అవకాశం లేకుండాపోయింది. శుక్రవారం అర్ధరాత్రి నుంచి రాజ్‌భవన్-ప్రభుత్వం మధ్య ఈ విషయంలో ఉత్తరప్రత్యుత్తరాలు జరిగాయి. గవర్నర్ లేవనెత్తిన సందేహాలను ప్రభుత్వం నివృత్తి చేసింది. బిల్లు ఆమోదంలో ఆలస్యంపై మంత్రులు విమర్శలు గుప్పించగా.. ఆర్టీసీ కార్మికులు శనివారం ఏకంగా రాజ్‌భవన్‌కు భారీ ర్యాలీ తీశారు. ఆదివారంతో అసెంబ్లీ సమావేశాలు ముగుస్తుండడంతో ఓ దశలో ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టడంపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. గవర్నర్ తమిళిసై ఆదివారం ఉదయం పుదుచ్చేరి నుంచి హైదరాబాద్ చేరుకున్నారు. ఆ తర్వాత ఆగమేఘాల మీద ఆర్టీసీ, రవాణా అధికారులు, యూనియన్లతో సమావేశమయ్యారు. గవర్నర్ సందేహాలపై రవాణా, ఆర్టీసీ అధికారులు వివరణ ఇచ్చారు. ఆ తర్వాత గవర్నర్ ఆ బిల్లుపై సంతకం చేస్తూ.. ఉద్యోగుల ప్రయోజనాలు, ఆస్తుల పరిరక్షణ వంటి అంశాలపై ప్రభుత్వానికి పది సిఫార్సులు చేశారు.

**అసెంబ్లీలో ఏకగ్రీవంగా..**

గవర్నర్ సంతకం అవ్వగానే.. శాసనసభ, మండలిలో ఈ బిల్లు ఆగమేఘాల మీద ఆమోదం పొందింది. రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఈ బిల్లును శాసన సభలో ప్రవేశపెట్టారు. ఆర్టీసీ విలినానికి సంబంధించి బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగులకు రావలసిన రెండు పీఆర్సీలు, పీఎఫ్ బకాయిలు, రిటైర్‌మెంట్ బెన్‌ఫిట్స్‌కు సంబంధించి ప్రభుత్వం క్లారిటీ ఇవ్వాలన్నారు. రోజూవారీగా పనిచేస్తున్న ఉద్యోగులను కొనసాగించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈటల లేవనెత్తిన ప్రశ్నలకు మంత్రి పువ్వాడ సమాధానమిచ్చారు.

# వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలి: బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్

- కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం విఫలం
- రాజకీయ కుట్రలతోనే నాడు ఎస్టీ జాబితాలో చేర్చారని విమర్శ
- వచ్చే ఎన్నికల్లో బీసీలకు అత్యధిక సీట్లు కేటాయిస్తాం



**హైదరాబాద్ సమ సమాజం:** వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వనపర్తి జిల్లా కొల్లాపూర్ పట్టణంలో పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన వాల్మీకి బోయల ఆత్మ గౌరవ సభకు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. 1956 కంటే ముందు ఎస్టీ జాబితాలో ఉన్న బోయలను నాటి ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి రాజకీయ కుట్రలతో బీసీ జాబితాలో చేర్చారని విమర్శించారు. అడవులు నమ్ముకొని బతికిన జాతులను నాడు ఎస్టీ జాబితాలో కలపడం అన్యాయమన్నారు.రాయలసీమ,ఉమ్మడి మహబూబ్ నగర్ ప్రాంతంలో 45 లక్షల జనాభా ఉన్న వాల్మీకిలకు ఎస్టీ రిజర్వేషన్ లేక ఎన్నో ఏళ్లుగా విద్య,ఉద్యోగ, రాజకీయ అవకాశాలు కోల్పోతున్నారన్నారు.వాల్మీకి బోయలు ఎస్టీ జాబితాలో చేర్చాలని ఎన్నో ఏళ్ల నించి ఉద్యమాలు చేస్తున్నా ఆధిపత్య పాలకులు రాజకీయంగా వాడుకున్నారు తప్ప,న్యాయం చేయలేదన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చెల్లప్ప కమీషన్ రిపోర్ట్ ఆధారంగా వాల్మీకి బోయలు,ఖాయితీ లంబాడీలను ఎస్టీ జాబితాలో చేర్చాలని కోరుతూ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపి చేతులు దులుపుకున్నారే తప్ప,కేంద్రంపై ఒత్తిడి తేవడంలో విఫలమయ్యారన్నారు.కర్ణాటకలో వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో ఉన్నారని గుర్తు చేశారు.రాష్ట్రంలో 8 లక్షల జనాభా ఉన్న వాల్మీకిలకు ఒక్క ఎమ్మెల్యే కూడా ఎందుకు లేరని ప్రశ్నించారు. కేవలం జనాభాలో 5 శాతం కూడా లేని ఆధిపత్య కులాలే 75:ఏళ్ళుగా పాలకులుగా ఉన్నారని విమర్శించారు.ఉత్తర ప్రదేశ్ లో వాల్మీకి బోయలను ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులను చేసిన ఘనత బీఎస్పీ పార్టీదేనన్నారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో వాల్మీకీబోయలకు చట్టసభల్లోకి పంపే ఏకైక పార్టీ బీఎస్పీనే అని అన్నారు. దఅత్యధిక జనాభా ఉన్న బహుజనులు ఎందుకు ముఖ్యమంత్రి కాలేకపోయారో అలోచించాలన్నారు. కొకాపేట,బుద్వేల్ లో భూముల కొల్లయేది పేద వర్గాలైతే,వేలంలో భూములు దక్కించుకునేది మాత్రం కేసీఆర్ బినామీలని విమర్శించారు. అసైండ్ భూములు,ప్రభుత్వ భూములను వేలం వేస్తూ రాష్ట్రంలో కేసీఆర్ దోపిడీ పాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో దోపిడీ పాలన పోవాలంటే బీఎస్పీ అధికారంలోకి రావాలన్నారు.రాబోయే ఎన్నికల్లో బహుజనులందరు రాజకీయంగా ఒక్కటై అన్ని ఆధిపత్య పార్టీలను ఓడించాలన్నారు.పట్టణంలో భారీ మహాత్మా పూలే విగ్రహం నుంచి సభాస్థలి వరకూ భారీ ర్యాలీ నిర్వహించారు.సభలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పసుపుల రామకృష్ణ,రాష్ట్ర కమిటీ సభ్యులు గగనం శేఖరయ్య,నర్సింహ జిల్లా ఇంచార్జ్ లు యోసెఫ్,నాగన్న, బ్రహ్మయ్య,జిల్లా అధ్యక్షులు పృథ్వీరాజ్,జిల్లా ప్రధాన కార్యదర్శి రాంచందర్,జిల్లా మహిళ కన్వీనర్ విద్యారాణి,కొల్లాపూర్ అసెంబ్లీ మహిళ కన్వీనర్ సరస్వతి అసెంబ్లీ ఇంచార్జ్ లు వెంకటేష్ నాయుడు,నౌసోళ్ళ గోపాల్, కొత్తపల్లి కుమార్, శ్రీనివాస్ యాదవ్, మోహన్ రెడ్డి, కొయ్యల శ్రీనివాసులు పాల్గొన్నారు.

# కాలనీ సమస్యలు పరిష్కరించాలి



**ఎల్బీనగర్ సమ సమాజం:** హయత్ నగర్ డివిజన్ పరిధిలోని గ్రీన్ వుడ్,కమర్షియల్ టాక్స్ కాలనీ,వాసవి ఎంక్లేవ్,బ్లడ్ బ్యాంక్ కాలనీ వాసులు పలు సమస్యల మీద ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నపాటి వర్షానికి కాలనీలు మొత్తం వరదనీటితో మునగడం జరుగుతుంది అని తెలిపారు.కావున ప్రత్యన్మయం చూడాలని కోరారు.వెంటనే స్పందించిన సుధీర్ రెడ్డి ఎల్.బి.నగర్ సర్కిల్ వాటర్ వర్క్స్ 10బి మేనేజర్ వినోద్ గారిని తన కార్యాలయనికి పిలిపించి అట్టి కాలనీ నందు చేపట్టాల్సిన సాధ్యాసాధ్యాలపై కాలనీ వాసుల సమక్షంలో సమీక్ష నిర్వహించారు.దాదాపు 1300 మీటర్ల మేర నూతన ట్రంక్ లైన్ నిర్మాణం చేపడితే ఎలాంటి ఇబ్బందులు ఉండవని తెలిపారు.సుధీర్ రెడ్డి మాట్లాడుతూ వెంటనే నూతన ట్రంక్ లైన్ నిర్మాణ పనులు చేపట్టాలని ఆదేశించారు.దానికి సంబంధించిన నిధులు త్వరలోనే మంజూరు చేయించడం జరుగుతుంది అని హామీ ఇచ్చారు.ఇట్టి పనులు సకాలంలో పూర్తి అయితే అట్టి కాలనీవాసులకు వరదనీటి సమస్యల నుండి పూర్తి స్థాయిలో విముక్తి లభిస్తుంది అని తెలిపారు.నియోజకవర్గ పరిధిలోని ప్రధాన సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం చేయడం జరుగుతుంది అని అన్నారు.అట్టి పనుల విషయంలో కాలనీవాసులు కూడా అధికారులకు తమ సహాయ సహకారాలు అందించాలని కోరారు.ఇట్టి కార్యక్రమంలో హయత్ నగర్ మాజీ కార్పొరేటర్ సామ తిరుమల రెడ్డి పాల్గొన్నారు.

# సోయం బాబురావు ఎంపీ సభ్యత్వం రద్దు చేయాలి




**హైదరాబాద్ సమ సమాజం:** బిజెపి కుట్రలో భాగమే సోయం బాబురావు వ్యాఖ్యలు సోయం బాబురావు ఎంపీ సభ్యత్వాన్ని రద్దు చేయాలి.గిరిజనుల ఐక్యతను భంగపరిచే ప్రయత్నం తెలంగాణలో మణిపూర్ లాంటి కుట్రలు. గిరిజనులు బిజెపిని బహిష్కరించాలి.మూడ్ ధర్మనాయక్. రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ గిరిజన సంఘం. తెలంగాణలో లంబాడీలను గిరిజన జాబితా నుండి తొలగించాలని మణిపూర్ మారణహోమం లాగానే ఆందోళన చేస్తామని ఆదిలాబాద్ పార్లమెంట్ బిజెపిసభ్యులు సోయం బాబురావు ప్రకటించడాన్ని వ్యతిరేకిస్తూ జడ్చర్ల గిరిజన సంఘం డివిజన్ కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం. ధర్మ నాయక్. మహబూబ్నగర్ జిల్లా నాయకులు ఎం దీప్ల నాయక్ మాట్లాడుతూ తీవ్రంగా ఖండించారు. రాబోయే ఎన్నికల్లో రాజకీయ లబ్ధిపొందేందుకే ఇటువంటి వ్యాఖ్యలు చేశారని అన్నారు. బీజేపి పార్టీ అండదండలతోనే ప్రశాంతంగా ఉన్న గిరిజనుల మధ్య ఘర్షణలకు తెరలేపారని ఆరోపించారు. ఒకవైపు యావత్ దేశం బీజేపీ పాలిత మణిపూర్ మారణ హోమంపై స్పందిస్తుంటే సోయం బాబురావు మాత్రం ఇక్కడ అటువంటి మరణ హోమం తెలంగాణలో సృష్టిస్తామని చెప్పడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము. గిరిజన తెగల ప్రజలపై దాడులు,హత్యలు,మహిళలను నగ్నంగా ఊరేగించి సామూహిక హత్యాచారాలకు పాల్పడుతుంటే కనీసం ఖండించకూడా మతోన్మాదుల చేతిలో కీలుబొమ్మగా సోయం బాబురావు మారాడని విమర్శించారు. ఒకవైపు కేంద్ర బిజెపి ప్రభుత్వం గిరిజన హక్కులకు భంగం కలిగే విధంగా గిరిజన ప్రాంతాల్లో ఉన్న అడవులు, అటవీ సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టెందుకు నిన్న పార్లంట్ లో చట్టం చేస్తే కనీసం పార్లమెంట్లో వ్యతిరేకించలేదని ఆరోపించారు. కేంద్రం అనుసరిస్తున్న గిరిజన వ్యతిరేక విధానాలపై గిరిజనులు పోరాడకుండా పక్కదారి పట్టించాలానే ఉద్దేశంతోనే బిజెపి పార్టీ ఇటువంటి కుట్రలు చేస్తున్నదని విమర్శించారు.లంబాడీలను గిరిజన జాబితా నుండి తొలగించాలని గతంలో ప్రధాని నరేంద్ర మోడీ కి 45 మంది బీజేపీ పార్లమెంట్ సభ్యుల సంతకాలతో మెమరాండం ఇచ్చారని,ఇప్పుడు కేంద్ర హోం మంత్రి అమిత్ షా,గిరిజన వ్యవారాల శాఖ మంత్రులకు మెమొరాండం ఇచ్చారని అన్నారు. రాజ్యాంగబద్ధంగా 1976లో ఎస్టీ జాబితాలో కలిపిన లంబాడీ గిరిజనులను తొలగించడం సాధ్యం కాదని సోయం బాబు రావు కు తెలిసినా ఆదివాసి గిరిజనులను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందేందుకే బిజెపి నాటకం ఆడుతోందని అన్నారు. సోయం బాబురావు వ్యాఖ్యలపై రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే సోయం బాబురావు వ్యాఖ్యలపై గిరిజన తెగల మధ్య ఘర్షణ జరుగుతే అందుకు బిజెపి పార్టీనే బాధ్యత వహించాల్సి వస్తుందని అన్నారు. సోయం బాబురావు సభ్యత్వాన్ని రద్దు చేయాలని గిరిజన తెగల మధ్య ఘర్షణలను ఆపాలని బిజెపి చేస్తున్న కుట్లను ప్రజలు వ్యతిరేకించాలని నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో జగన్ .నరహరి, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ దుర్గా నగర్ కాలనీ వాసుల వరద నిట్టి సమస్య ను పరిష్కారం కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి



**ఎల్బీనగర్ సమ సమాజం:** హయత్ నగర్ డివిజన్ లోని శ్రీ దుర్గా నగర్ కాలనీ లో ఎగువ ప్రాంతం నుంచి భారీగా వర్షపు నీరు వస్తుండడంతో కాలనీలోని కాళీ ప్రదేశాలలో వర్షపు నీరు నిలువ ఉండడం వలన ఇళ్లలోకి నీరు చేరి ఇండ్లు కుంగే పరిస్థితి ఏర్పడిందని కాలనీ వాసులు సమాచారం ఇవ్వడంతో డి ఇ దామోదర్ రావు తో కాలనీలో పర్యటించిన స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ కాలనీ లోను సమస్యను పరిశీలించి, కాళీ ప్రదేశాలలో వరద నీరు నిలవకుండా వెంటనే తాత్కాలికమైన వరద నీటి కాలువను ఏర్పాటు దిగువ ప్రాంతానికి వర్షపు నీరు వెళ్ళే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు వారు సూచించారు. అంతేకాకుండా ఇరిగేషన్, టౌన్ ప్లానింగ్ అధికారులతో సమీక్షించి కాలనీ వాసులకు మరల ఇలాంటీ సమస్యలు తలెత్తకుండా గతంలో ఉన్న వరద నిట్టి కాలువను గుర్తించి పటిష్టమైన ప్రణాళికతో వరద నీటి కాలువను నిర్మించేందుకు కృషి చేస్తానని కాలనీ వాసులకు వారు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ గౌరవ అధ్యక్షులు సత్యనారాయణ, సంక్షేమ సంఘం సభ్యులు శ్రీకాంత్ రెడ్డి , రవి గౌడ్ , సైదులు , బీరప్ప , వెంకటేష్ , పుష్పలత , రజిత , సావిత్రమ్మ , వనజ . మరియు కాలనీ వాసులు భాజపా నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# కొత్తపేట్ మహంకాళి బోనాలు



**ఎల్బీనగర్ సమ సమాజం:** బోనాలపండుగ సందర్భంగా కొత్తపేట ప్రసన్న మహాకాళీ దేవాలయం నందు ఆలయ కమిటీ చైర్మన్ మాజీ కార్పొరేటర్ వజీర్ ప్రకాష్ గౌడ్ ఆహ్వానం మేరకు ఎల్బీనగర్ నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జి ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ , చైతన్యపురి డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీ జిన్నారం విఠల్ రెడ్డి , మాజీ కౌన్సిలర్ శ్రీ బద్దుల వెంకటేష్ యాదవ్ విచ్చేసి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు లింగాల రాహుల్ గౌడ్ , బి ఆర్ ఎస్ పార్టీ కొత్తపేట డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ పట్నాల విశ్వేశ్వరరావు, శ్రీనివాస్ , రమణా రెడ్డి , జాఫర్ భాయ్, వీరణ్ణ యాదవ్ తదితరులున్నారు.

# ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి



**ఎల్బీనగర్ సమ సమాజం:** తెలంగాణ సిద్ధాంత కర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జన్మదినం సందర్బంగా తెలంగాణ రాష్ట్ర విశ్వ బ్రాహ్మణా సంఘం అద్వర్యం లో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలో బిఎన్ రెడ్డి డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీమతి ముద్దగౌని లక్ష్మీప్రసన్న రామ్మోహన్ గౌడ్ పాల్గొని ఎల్బీనగర్ నగర్ లోని ఆచార్య జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు . ఈ కార్యక్రమం లో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పుల్లెముల శ్రీనివాస చారి , ఎల్బీనగర్ నియోజకవర్గ అధ్యక్షులు పర్వతాల శ్రీనివాస చారి , శ్రీనివాస చారి , సల్వా చారి ,పరిపూర్ణ చారి , మహేష్ చారి , వెంకటేష్ చారి , నరేష్ చారి, నవీన్ చారి తదితరులు పాల్గొన్నారు .

# ఘనంగా ఫ్రెండ్షిప్ డే వేడుకలు

**ఆలేరు సమ సమాజం:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని ఆలేరు



పట్టణానికి చెందిన వాసవి పర్వస్ సంఘం ఆధ్వర్యంలో పద్మావతి ఫంక్షన్ హాల్ లో ఈరోజు ఘనంగా ఫ్రెండ్షిప్ డే వేడుకలు నిర్వహించినారు సంఘం సభ్యులందరూ ఫ్రెండ్షిప్ డే బ్యాండ్ కట్టుకొని కేక్ కట్ చేసి ఫ్రెండ్షిప్ డే వేడుకలు నిర్వహించారు చిన్ననాటి జ్ఞాపకాలు ఒకరినొకరు ఆనందంగా స్నేహితులు ముచ్చటించినారు ఆనందం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఐడియా ఉత్తమ డిస్ట్రిబ్యూటర్ గా ఎన్నికైన వాసవి ప్రధాన కార్యదర్శి సరాబు సంతోష్ గుప్తా అయితే వెంకటేష్ 10 గల రాజు నాగ బండి మల్సన్ గుప్తా పవర్ శీను కస్తూరి వెంకటేష్ గుప్తా జిల్లెల్ల శ్రీనివాస్ సముద్రాల రవి గుప్తా సంతోష్ గుప్తా పద్మ కృష్ణయ్య నీల రామన్న కస్తూరి శ్రీనివాస్ శేషన్న సముద్రాల వేణు గుప్తా వంగపల్లి శ్రీకాంత్ భుక్కాల శ్రీనివాస్ గుప్తా చంద నరసింహులు పొద్దుటూరు మల్లికార్జున్ గుప్తా వాసవి పర్వస్ సంఘం సభ్యులు పాల్గొన్నారుసంఘం అధ్యక్షులు సముద్రాల శ్రీనివాస్ గుప్తా

# ఘనంగా ఫ్రెండ్షిప్ డే వేడుకలు

**చౌటుప్పల్:సమ సమాజం::** చౌటుప్పల్ మండలంలోని దామెర గ్రామంలో



ఆదివారం రోజున ఘనంగా ఫ్రెండ్షిప్ డే వేడుకలు నిర్వహించినారు యూత్ సభ్యులందరూ ఫ్రెండ్షిప్ డే బ్యాండ్ కట్టుకొని కేక్ కట్ చేసి ఫ్రెండ్షిప్ డే వేడుకలు నిర్వహించారు చిన్ననాటి జ్ఞాపకాలు ఒకరినొకరు ఆనందంగా స్నేహితులు ముచ్చటించినారు ఆనందం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో శశిధర్ రెడ్డి మహేష్ యాదవ్ నరేష్ రెడ్డి శివ లింగస్వామి రాము మహేశ్ అరవింద్ తదితరులు పాల్గొన్నారు

# పార్లమెంట్ సభ్యులు బీబీ పాటిల్ ఆధ్వర్యంలో

## ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి

**జహీరాబాద్ సమ సమాజం:** పార్లమెంట్ సభ్యులు శ్రీ బిబి పాటిల్ ,జిల్లా పరిషత్ చైర్మన్ మంజు శ్రీ జైపాల్ రెడ్డి లి ఆధ్వర్యంలో తెలంగాణ సిద్ధార్థ కర్త తెలంగాణ స్ఫూర్తిదాత ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటాన్ని క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసి ఘనంగా జయంతి కార్యక్రమం చేయడం జరిగింది .ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రావాలని ఆయన జీవితాంతం పోరాడి ఆయన జీవితాన్ని తెలంగాణకు అంకితం చేసిన మహానుభావుడు ప్రొఫెసర్ జయశంకర్ ఆంధ్ర పాలకులు హటావో తెలంగాణ బచావో అనే నినాదం ఎత్తుకొని ఆయన తెలంగాణ తెచ్చి మనకు ఇచ్చినందుకు మనం అందరం ఎంతో సుఖశాంతులతోటి ఉన్నాము కాబట్టి ఆయన జయంతి మరియు వర్ధంతి కార్యక్రమాలు ప్రతి సంవత్సరము నిర్వహించుకుంటూ రాబోయే తరాలకు ఆయన గురించి తెలియపరుస్తూ మనము ప్రతి సంవత్సరము ఇట్టి కార్యక్రమాలు ఘనంగా చేయాలని అన్నారు...

# భారత్.. అదే తీరు

## రెండో టీ20లోనూ ఓటమి
## వణికించిన పూరన్
## తిలక్ హాఫ్ సెంచరీ వృధా



ప్రావిడెన్స్ (గయానా)ఐదు టీ20 సిరీస్‌లో వెస్టిండీస్ జటు అదరగొడుతోంది. నికోలస్ పూరన్(40 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్సర్లతో 67) ఎడాపెడా బాదుడుకు రెండో మ్యాచ్‌లోనూ భారత జట్టుకు చుక్కెదురైంది. ఫలితంగా ఆదివారం జరిగిన ఈ మ్యాచ్‌లో ఆతిథ్య జట్టు 2 వికెట్ల తేడాతో నెగ్గింది. తద్వారా సిరీస్‌లోనూ 2-0 ఆధిక్యంలోకి వెళ్లింది. మంగళవారం మూడో టీ20 జరుగుతుంది. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన భారత్ 20 ఓవర్లలో 7 వికెట్లకు 152 పరుగులు చేసింది. తిలక్ వర్మ (41 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్‌తో 51) అర్ధసెంచరీ సాధించగా, ఇషాన్ (23 బంతుల్లో 27), హార్దిక్ (24) రాణించారు. ఆ తర్వాత ఛేదనలో విండీస్ 18.5 ఓవర్లలో 8 వికెట్లకు 155 రన్స్ చేసి నెగ్గింది. హార్దిక్‌కు మూడు, చాహల్‌కు రెండు వికెట్లు దక్కాయి. మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్‌గా నికొలస్ పూరన్ నిలిచాడు. చెలరేగిన పూరన్: 153 పరుగుల ఛేదనలో విండీసకు పేసర్ హార్దిక్ తొలి ఓవర్‌లోనే కింగ్ (0), చార్లెస్ (2) వికెట్లు తీసి ఝలక్ ఇచ్చాడు. కానీ ఈ సంబరాన్ని ఆవిరి చేస్తూ నికోలస్ పూరన్ చెలరేగాడు. మూడో ఓవర్‌లో 6,4,4 సాధించగా.. తర్వాతి ఓవర్‌లో మేయర్స్ 4,6 బాదినా అర్ష్‌దీప్ ఎల్బీ చేశాడు. అటు పూరన్ మాత్రం తన బ్యాట్‌కు పనిచెబుతూ ఆరో ఓవర్‌లో వరుసగా 4,6,4,4తో 18 రన్స్ రాబట్టాడు. ఈ ధాటికి అతను 28 బంతుల్లోనే ఫిఫ్టీ పూర్తి చేసుకున్నాడు. నాలుగో వికెట్‌కు 57 పరుగుల జత చేరాక పావెల్ (21) అవుటయ్యాడు. విజయానికి మరో 27 రన్స్ దూరంలో పూరన్‌ను పేసర్ ముకేశ్ అవుట్ చేసి రిలీఫనిచ్చాడు. ఇక 16వ ఓవర్‌లో రెండు పరుగులే ఇచ్చి హెూల్డర్ (0), హెట్‌మయెర్ (22)లను చాహల్ అవుట్ చేయగా.. షెఫర్డ్ రనౌటయ్యాడు. దీంతో భారత్ పోటీలోకి వచ్చినట్టనిపించింది. కానీ అకీల్ హెూసెన్ (16 నాటౌట్) ఎలాంటి ఒత్తిడీ లేకుండా 19వ ఓవర్‌లో 6,4తో మ్యాచ్‌ను ముగించాడు.

**తిలక్ అర్ధసెంచరీ**: టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు ఈసారి కూడా శుభారంభం దక్కలేదు. పిచ్ అంతగా బ్యాటింగ్‌కు అనుకూలించకపోవడంతో తొలి 15 ఓవర్లలో కష్టంగా వంద పరుగులు పూర్తి చేయగలిగింది. అయితే ఎప్పటిలాగే తిలక్ వర్మ తనదైన శైలిలో చెలరేగాడు. తడబాటనేదే లేకుండా స్వేచ్ఛగా బ్యాట్ ఝుళిపిస్తూ కెరీర్‌లో తొలి అర్ధసెంచరీని అందుకున్నాడు. ఇషాన్‌తో మూడో వికెట్‌కు 42, హార్దిక్‌తో ఆరో వికెట్‌కు 38 పరుగులు జోడించాడు. మూడో ఓవర్‌లో గిల్ (7), తర్వాతి ఓవర్‌లోనే సూర్యకుమార్ (1) రనౌటయ్యాడు. పదో ఓవర్‌లో సిక్సర్‌తో ఊపు మీద కనిపించిన ఇషాన్.. షెఫర్డ్ బంతికి బౌల్డయ్యాడు. ఇక శాంసన్ (7) ఆట ఏడు బంతులకే పరిమితమైంది. అటు తిలక్ మాత్రం 11వ ఓవర్‌లో రెండు వరుస ఫోర్లతో వేగాన్ని తగ్గించలేదు. 13వ ఓవర్‌లో క్యాచ్ అవుట్ ప్రమాదం నుంచి తప్పించుకున్న తిలక్ స్కూప్, రివర్స్ స్వీప్ షాట్లతో ఆకట్టుకుంటూ 39 బంతుల్లో ఫిఫ్టీ పూర్తి చేశాడు. కానీ ఆ వెంటనే భారీ షాట్‌కు వెళ్లి, మెకాయ్‌కు ఫైన్ లెగ్‌లో క్యాచ్ ఇచ్చాడు. స్పిన్నర్ హెూసెన్‌కు ఈ వికెట్ దక్కింది. అనంతరం సిక్సర్‌తో టచ్‌లో ఉన్నట్టు కనిపించిన హార్దిక్‌ను సూపర్ యార్కర్‌తో జోసెఫ్ బౌల్డ్ చేశాడు. చివరి ఓవర్‌లో అక్షర్ (14) వికెట్ కోల్పోయినా.. అర్ష్‌దీప్ (6 నాటౌట్) ఫోర్, బిష్ణోయ్ (8 నాటౌట్) సిక్సర్‌తో 13 పరుగులు రావడంతో స్కోరు 150 దాటింది.

**భారత్:** ఇషాన్ (బి) షెపర్డ్ 27, గిల్ (సి) హెట్‌మయెర్ (బి) జోసెఫ్ 7, సూర్య (రనౌట్/మేయర్స్) 1, తిలక్ వర్మ (సి) మెకాయ్ (బి) హెూసెన్ 51, సంజూ (స్టంప్డ్) పూరన్ (బి) హెూసెన్ 7, హార్దిక్ (బి) జోసెఫ్ 24, అక్షర్ (సి) పూరన్ (బి) షెఫర్డ్ 14, బిష్ణోయ్ (నాటౌట్) 8, అర్షదీప్ (నాటౌట్) 6, ఎక్స్‌ట్రాలు 7, మొత్తం: 20 ఓవర్లలో 152/7బీ వికెట్లపతనం: 1-16, 2-18, 3-60, 4-76, 5-114, 6-129, 7-139బీ బౌలింగ్: మెకాయ్ 4-0-25-0, హెూసెన్ 4-0-29-2, జోసెఫ్ 4-0-28-2, హెూల్డర్ 4-0-29-0, షెఫర్డ్ 3-0-28-2, మేయర్స్ 1-0-12-0.

**వెస్టిండీస్:** కింగ్ (సి) సూర్య (బి) హార్దిక్ 0, మేయర్స్ (ఎల్బీ) అర్షదీప్ 15, చార్లెస్ (సి) తిలక్ వర్మ (బి) హార్దిక్ 2, పూరన్ (సి) సంజూ (బి) ముకేశ్ 67, పావెల్ (సి) ముకేశ్ (బి) హార్దిక్ 21, హెట్‌మయెర్ (ఎల్బీ) చాహల్ 22, షెఫర్డ్ (రనౌట్) 0, హెూల్డర్ (స్టంప్డ్) ఇషాన్ (బి) చాహల్ 0, హెూసెన్ (నాటౌట్) 16, జోసెఫ్ (నాటౌట్) 10, ఎక్స్‌ట్రాలు 2, మొత్తం: 18.5 ఓవర్లలో 155/8బీ వికెట్ల పతనం: 1-0, 2-2, 3-32, 4-89, 5-126, 6-128, 7-128, 8-129బీ బౌలింగ్: హార్దిక్ 4-0-35-3, అర్షదీప్ సింగ్ 4-0-34-1, ముకేశ్ 3.5-0-35-1, రవి బిష్ణోయ్ 4-0-31-0, య జ్వేంద్ర చాహల్ 3-0-19-2.

# క్రీడా విప్లవం లో కలిసి రావాలి.

- రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్
- క్రీడలకు వేల కోట్ల ఆస్థులిచ్చిన కేసీఆర్
- పల్లెల్లోంచి ప్రపంచ చాంపియన్ లు
- హైదరాబాద్ లో ఘనంగా స్పోర్ట్స్ హాస్టలర్స్ రీ యూనియన్ మీట్




**హైదరాబాద్,సమ సమాజం:** పాలనను ప్రజా ఉద్యమం గా నడిపిస్తూ రాష్ట్రాన్ని దేశానికి దిక్సూచి గా మలిచిన సీఎం కేసీఆర్ క్రీడా విప్లవానికి కూడా బాటలేశారని రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఛైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ కొనియాడారు. ఆదివారం నాచారం ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ఆవరణలో స్పోర్ట్స్ హాస్టలర్స్ రీ యూనియన్ మీట్ ను ఘనంగా నిర్వహించారు.గతంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి, వివిధ ప్రభుత్వ ఉద్యోగాలలో ఉన్నత స్థాయి లో ఉన్న వందలాది మంది మాజీ క్రీడా కారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన సాట్స్ ఛైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ అనేక మంది క్రీడా కారులను తెలంగాణ రాష్ట్రం అందించిందన్నారు.క్రీడా ప్రపంచంలో యువతను భారీగా భాగస్వామ్యులను చేసేందుకు, కెసిఆర్ ఆదేశానుసారం ఏ రాష్ట్రం నిర్వహించనంత ఘనంగా ఇటీవల సీఎం కప్ ను నిర్వహించామన్నారు. రాష్ట్రంలో దాదాపు 24వేలకు పైగా క్రీడా ప్రాంగణాలను నిర్మిస్తున్న సీఎం కేసీఆర్ , గ్రామ పునాదుల్లోంచి క్రీడా విప్లవానికి బాటలేశారని వివరించారు.గ్రామాల్లో విలువైన స్థలాల్లో క్రీడా ప్రాంగణాలు నిర్మించడం ద్వారా, క్రీడా రంగానికి వేల కోట్ల ఆస్థిని సీఎం కేసీఆర్ అందించారని ఆయన వివరించారు.జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విజేతలుగా నిలిచిన రాష్ట్ర క్రీడా కారుల జీవిత చరిత్ర లను రికార్డు చేసి, డాక్యుమెంటరీ లుగా,పుస్తకాలు గా రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ముద్రించి,యువతకు అందించే ప్రయత్నం చేస్తుందని సాట్స్ చైర్మన్ తెలిపారు .వివిధ రంగాల్లో స్థిరపడిన రాష్ట్ర స్పోర్ట్స్ హాస్టల్ మాజీ క్రీడా కారులందరూ స్నేహితుల దినోత్సవం రోజున కలుసుకొని,అనుభవాలు పంచుకోవడం అభినందించదగిందన్నారు.సీఎం కేసీఆర్ రాష్ట్రంలో క్రీడా విప్లవానికి శ్రీకారం చుట్టారని,అందరూ ఆ మహా యజ్ఞం లో పాలుపంచుకోవాలని ఆంజనేయ గౌడ్ పిలుపునిచ్చారు . పల్లె ల్లోంచి ప్రపంచ చాంపియన్ లు రావాలన్నదే కేసీఆర్ ఆశయమన్న చైర్మన్ ఆంజనేయ గౌడ్ తెలంగాణ వ్యవసాయ రంగం తొమ్మిది ఏండ్ల లోనే పంటల కేంద్రం గా మారిందని, అలాగే క్రీడా రంగం కూడా పతకాల పంట పండిస్తూ చాంపియన్ ల స్టేట్ గా మారుతున్నదని చెప్పారు. సమాజాన్ని క్రీడా మైదానాల్లోకి నడిపిస్తేనే అభివృద్ధి ఫలాలను అనుభవించే ఆరోగ్యం ప్రతి ఒక్కరి స్వంతమౌతుందన్నారు.ఆసుపత్రులు వెలవెల పోవాలంటే, క్రీడా మైదానాలు కళకళలాడటమొక్కటే మార్గమన్నారు.ఈ కార్యక్రమానికి అతిథులుగా హాజరైన వివిధ కార్పొరేషన్ ల ఛైర్మన్ లు వేణుగోపాల చారి,గజ్జెల నగేష్, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ఛైర్మన్ మాల్కమ్ కొమురయ్య లు ప్రసంగించారు.వొలంపిక్ అసోసియేషన్ కార్యదర్శి జగదీష్ యాదవ్ , వివిధ క్రీడా సంఘాల నాయకులు,వివిధ రంగాల్లో స్థిరపడిన వందలాది మంది మాజీ క్రీడా కారులు పాల్గొన్నారు. స్పోర్ట్స్ హాస్టలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాత జ్ఞాపకాలను, అనుభాలను ,గతంలో జరిగిన జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడా పోటీల ను గుర్తుచేసుకున్నారు.అసోసియేషన్ ప్రతినిధులు వెంకటేశ్వర్ రెడ్డి,రవి కుమార్,ఆంజనేయులు తదితరులు కార్యక్రమం విజయవంతం చేయడానికి కృషి చేయగా సాట్స్ చైర్మన్ ఆంజనేయ గౌడ్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# గద్దర్ మరణం పట్ల మంత్రి కొప్పుల ఈశ్వర్ దిగ్భ్రాంతి

**జగిత్యాల, సమ సమాజం:** ప్రజా గాయకుడు గద్దర్ మరణం పట్ల మంత్రి కొప్పుల ఈశ్వర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమంలో తన గళంతో కోట్ల మంది ప్రజలను గద్దర్ ఉత్తేజపరిచారని, ఆయన మరణం బాధాకరమని అన్నారు. తన పాటలతో ప్రజలను చైతన్య పరిచారన్నారు గద్దర్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ మనోధైర్యం ప్రసాదించాలని కోరుకుంటూ మంత్రి నివాళులు అర్పించారు.



# రెండో ఏఎన్ఎం లను బేషరతుగా రెగ్యులర్ చేయాలి

### ఏఎన్ఎం ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధురిమ

**జగిత్యాల,సమ సమాజం:** తెలంగాణ రాష్ట్రంలో గత 15 సంవత్సరాల నుండి నేషనల్ హెల్త్ మిషన్ లో పనిచేస్తున్న 4500 మంది రెండవ ఏఎన్ఎం లను బేషరతుగా రెగ్యులర్ చేయాలని ఏఐటియూసీ కి అనుబంధంగా కొనసాగుతున్న తెలంగాణ రాష్ట్ర సెకండ్ ఏఎన్ఎం యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాండ్ల మధురిమ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం జగిత్యాలలో ఏఎన్ఎం లతో కలిసి మధురిమ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుండి వివక్షత గురవుతున్న సెకండ్ ఏఎన్ఎం లను ప్రభుత్వం వెంటనే ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించటానికి కృషి చేయాలన్నారు. కరోనా కష్టకాలంలో ప్రజలకు సేవలందించిన హెల్త్ డిపార్ట్మెంటును ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు.ఒకే చదువు ఒకే పని చేసేటప్పుడు జీతంలో మాత్రం వ్యత్యాసాలు ఎందుకని ఆమె ప్రశ్నించారు. రాష్ట్రంలో పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎం లందరినీ ఎటువంటి పరీక్షలు లేకుండా రెగ్యులర్ చేయాలని కొంత కాలంగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పోరాటం చేస్తున్నట్లు ఆమె తెలిపారు. జనవరి 12వ తేదీన ఇందిరా పార్కు వద్ద ధర్నా, ఫిబ్రవరి 7వ తేదీన చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం చేయడం జరిగిందని, జులై 10వ తేదీన 3వేల మందితో కమీషనర్ కార్యాలయం ముట్టడి తదితర కార్యక్రమాలు చేపట్టామని మధురిమ వివరించారు. అయినా ప్రభుత్వం నుండి ఎటువంటి స్పందన రాకపోవడంతో ఆగస్టు 4వ తేదీన ఏఐటీయూసీ ఇచ్చిన పిలుపుమేరకు దాదాపు రాష్ట్రంలోని నాలుగువేల మంది ఏఎన్ఎం లు అసెంబ్లీ ముట్టడికి తరలి వచ్చామని పేర్కొన్నారు. అసెంబ్లీ ముట్టడిని అడ్డుకోవడానికి మహిళలని చూడకుండా పోలీసులు అర్ధరాత్రి సమయంలో 3వేల మందిని అరెస్టు చేయటమేమిటని ఆమె ప్రభుత్వ తీరును తప్పుపట్టారు. తక్కువ చదువున్న 14 వేల మంది వీఆర్ఏలను రెగ్యులర్ చేయడానికి ప్రభుత్వం నూతనంగా ఉద్యోగాలు సృష్టించిందని,3800 మంది 60 సంవత్సరాలు దాటిన వీఆర్ఏ లకు వారి కుటుంబ సభ్యులలో ఒకరికి ఉద్యోగం ఇచ్చేలా ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. చదువు ఉండి 14, 15 సంవత్సరాల అనుభవం ఉన్న రెండవ ఏఎన్ఎం లను ఎందుకు విస్మరిస్తుందో తెలియటం లేదన్నారు. ఆరోగ్య శాఖ గురించి అసెంబ్లీలో గొప్పగా చెప్తున్నా ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు గొప్ప శాఖలో పని చేస్తున్న వారిని విస్మరించడం ఎంతవరకు సమంజసమో చెప్పాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కంటే తక్కువ జీతం ఇచ్చే రాష్ట్రాల గురించి ప్రస్తావించినప్పుడు, మరీ ఎక్కువ జీతం ఇచ్చే కేరళ రాష్ట్రంలో 39వేలు, కేంద్ర పాలిత ప్రాంతమైన ఢిల్లీలో 45వేలు ఇస్తున్నారని వాటిని ఎందుకు ప్రస్థావించడం లేదని మధురిమ ఈ సందర్భంగా గుర్తు చేశారు. పక్క రాష్ట్రం ఆంధ్ర ప్రదేశ్ లో డిపార్ట్మెంటల్ పరీక్షల పెట్టి రెండవ ఏఎన్ఎం లందరినీ రెగ్యులర్ చేసిన విషయం హరీష్ రావు గారికి తెలియదా..? అని ఆమె ప్రశ్నించారు. సోమవారం రెండవ ఏఎన్ఎం లు అందరూ మమ్మల్ని రెగ్యులరైజ్ చేయాలని ఎవరికీ వారు వ్యక్తిగతంగా ప్రజావాణిలో కలెక్టర్లకు వినతిపత్రాలు ఇవ్వాలని మధురిమ పిలుపునిచ్చారు. ప్రభుత్వం ఇప్పటికైనా దిగివచ్చి రెండవ ఏఎన్ఎం లందరినీ బేషరతుగా రెగ్యులర్ చేస్తున్నట్లు ఈనెల 15 లోపు ప్రభుత్వ నిర్ణయం ప్రకటించాలని లేనిపక్షంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఈ నెల 16 నుండి సమ్మె చేస్తామని మధురిమ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎలిజబెత్ రాణి, పద్మ, స్వరూప, జి. శైలజ, పి.శిరీష, కే. సౌజన్య, ఆర్. మధులత తదితరులు పాల్గొన్నారు.

# 4 కోట్ల తెలంగాణ ప్రజల ఆరాధ్య దైవం ప్రో. జయ శంకర్

### జెడ్పీ ఛైర్పర్సన్ దావ వసంత సురేష్

**జగిత్యాల, సమ సమాజం:** నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజల ఆరాధ్య దైవం దివంగత ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ అని జగిత్యాల జడ్పీ చైర్ పర్సన్ దావా వసంత అన్నారు.ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా జడ్పీ చైర్ పర్సన్ దావా వసంత మొదట జగిత్యాల పట్టణంలోని ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి అదనపు కలెక్టర్ బి ఎస్ లత తో కలిసి పూలమాల వేసిన అనంతరం జగిత్యాల జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో కూడా జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా దావా వసంత మాట్లాడుతూ ప్రజల గుండెల్లో ఆయన ఎప్పుడూ నిలిచే ఉంటారన్నారు.తెలంగాణ ఉద్యమం కోసం,ఉద్యమ భావజాల ప్రసరణ కోసం తన జీవితాన్నే అర్పించిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని వసంత పేర్కొన్నారు.ఆచార్య జయశంకర్ సార్ ఆశయాలను ఒక్కొక్కటిగా నెరవేస్తున్నామని,ఆయన కలగన్న బంగారు తెలంగాణ రాష్ట్ర నిర్మాణ లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో పనిచేస్తున్నామన్నారు. జీవితాంతం తెలంగాణ ఉద్యమ భావజాల వ్యాప్తి కోసం కృషి చేసిన ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా వారిని స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పిస్తున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. ఎస్. లత దివాకం జెడ్పీ సీఈవో రామానుజనాచార్యులు మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్ కౌన్సిలర్ వొద్ది శ్రీలత నాయకులు సమిండ్ల శ్రీనివాస్ అడువాల లక్ష్మణ్ ఏనుగుల రాజు కూతురు శేఖర్ జిల్లా పరిషత్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA,
Printed at **Panidhar PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**,
RNI.TELTEL/2016/ 73311, Cell:8464816456 Email: samasamajamdaily@gmail.com, Website: www.samasamajam.in